చేవెళ్ల గడ్డ.. బీసీల అడ్డా

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం
లోక్‌సభ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం
ఊరూరా కుల సంఘాలు బీసీలను చైతన్యపర్చాలి
ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడిలా పనిచేయాలని నేతల పిలుపు

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యపడుతుందని బీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల జనరల్ స్థానంలో బీసీ వ్యక్తిని ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడమే ఇందుకు ఉదాహరణగా వారు చెబుతున్నారు. మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీలోని నేతలు బీసీలను చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ఆగమైన బీసీల పరిస్థితిని గుర్తు చేస్తున్నారు. 'చేతనైతే బీసీ అభ్యర్థిని గెలిపించండి.. చూస్తాం..' అంటున్న కాంగ్రెస్ నేతల అహంకారపూరితమైన మాటలతో ఇకనైనా బీసీలంతా మేల్కొనాల్సిన అవసరం ఉందని కుండబద్దలు కొట్టి మరీ చెబుతున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసానికి పట్టం కట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను నేతలు వివరిస్తున్నారు. బీసీ కులాలన్నీ ఏకతాటిపైకి రావడమే కాకుండా.. ఊరూరా సమావేశాలు నిర్వహించి బీసీలను చైతన్యపర్చాలని కోరుతున్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడై కృషి చేయాలని, కాసానిని గెలిపించుకుని చేవెళ్ల గడ్డ.. బీసీల అడ్డా అని నిరూపించాలని బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి.

- రంగారెడ్డి, ఏప్రిల్ 19(నమస్తే తెలంగాణ):

బీసీలు చైతన్యం చాటాలి..

బీసీల చైతన్యం చాటే సమయం ఆసన్నమైంది. జనాభలో 50 శాతం ఉన్న బీసీలు చెట్టుకొకరు పుట్టకొకరు కావడంతో ఐక్యత కొరవడింది. బీసీలు ఎవరికి వారు చీలిపోవడంతో రాజాధికారం దిశగా వెళ్లడం లేదు. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ గతంలో జడ్పీ చైర్మన్‌గా పనిచేశారు. దీంతో ఆయనకు జిల్లా మీద బాగా పట్టున్నది. బీసీ నాయకులను గెలుపించుకుంటే బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తారు. ఇప్పటికైనా చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని బీసీలు ఏకం కావాలి. బీసీ నేత కాసానికి ఓట్లు వేసి గెలుపించుకుందాం.

-శాపూరం రాంచంద్రయ్య, రెడ్డిపల్లి, మొయినాబాద్

బీసీల హక్కుల కోసం పోరాడేవాళ్లు కావాలి..

చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. బీసీల హక్కు కోసం పోరాటం చేసే వాళ్లను గెలిపించుకోవాల్సిన అవసరమున్నది. 50 శాతం ఉన్న బీసీలం మన నాయకుడిని ఎందుకు గెలిపించుకోవద్దు. బీసీల్లో సంఘాల పేరుతో వీడిపోతున్నాం. వేర్వేరు సంఘాలుగా ఉన్నా రాజకీయంగా రాణించేందుకు అందరూ ఏకం కావాలి. ఇప్పటికైనా బీసీలు మేల్కోవాల్సిన రాజ్యాధికారం దిశగా కలిసికట్టుగా ముదుకెళ్లాలి. బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో బీసీల సత్తా చాటుదాం. బీసీ ప్రజాప్రతినిధులతోనే బీసీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యం.

-కమ్మరి శ్రీనివాసచారి, సురంగల్, మొయినాబాద్

జ్ఞానేశ్వర్ గెలుపు.. బీసీల అభ్యున్నతికి మలుపు..

చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుక బడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. అన్ని కులాల వారు పార్టీలకు అతీతంగా ఓట్లు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ జంప్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని ఎవరు నమ్మరాదు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో ఎన్నో కష్టాలు, నష్టాలను చూస్తున్నాం. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే మన హక్కులను మనం సాధించుకోవచ్చు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి.

-రాజుగౌడ్, తాండూరు

పార్టీలకతీతంగా మద్దతు తెలుపాలి..

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరిని ఒక్కతాటికి తీసుకువచ్చిన కాసాని జ్ఞానేశ్వర్ ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపుదాం. కేసీఆర్ బీసీలను గుర్తించి బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి అవకాశం కల్పించడం చాల సంతోషంగా ఉన్నది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. బీసీల శక్తి , చైతన్యం అంటే ఎట్లుంటదో కాసానిని గెలిపించుకొని రుజువు చేద్దాం. అందుకోసం నియోజకవర్గంలోని బీసీలందరూ పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలుపునకు కృషి చేయాలి.

-అనురాధ, తాండూరు

బీసీ నాయకుడికి పట్టం కడుదాం..

జనాభాలో బీసీల శాతం ఎక్కువగా ఉన్నా బీసీలకు సరైన న్యాయం జరుగడంలేదు. బీసీలకు రాజకీయాల్లో ఎదిగేందుకు ఇది మంచి అవకాశం. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో పట్టం కట్టి బీసీల బలం చూపాలి. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ తక్కువ శాతం ఉన్న వారు రాజ్యాధికారం చేపడుతున్నారు. చాలా రోజుల తరువాత బీసీ నాయకునిడి గెలిపించుకునే అవకాశం వచ్చింది. ఈ సారి బీసీలందరూ పార్టీలకు అతీతంగా ఉండి బీసీ నాయకునిడి గెలిపించుకోవాలి. సమాజంలో బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. బీసీల తరపున మాట్లాడే నాయకులే కరువయ్యారు. ఈసారి ఎంపీ అభ్యర్థిగా జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా చాటుదాం.

-శ్రీధర్‌గౌడ్, నాగారం, ధారూరు

బీసీలమంతా ఒకటవుద్దాం..

పార్టీలకు అతీతంగా బీసీలమంతా ఏకతాటిపైకి వచ్చి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకుంటాం. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతోకాలంగా కృషి చేస్తున్న కాసానిని గెలిపించుకుంటే బీసీల సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతారు. ప్రజలకు అమలు కాని హామీలను చెప్పి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఒడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎంపీలే. బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో కర్రుకాల్చి వాతపెట్టి బీసీల ఐక్యతను చాటాలి.

-రమేశ్ కురుమ, ఎన్టీఆర్‌నగర్‌వాసి

కాసానికి భారీ మెజారిటీ అందించాలి..

చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు భారీ మెజారిటీని అందించి బీసీల దమ్మేంటో చూపిస్తాం. చేవెళ్ల అడ్డ.. బీఆర్ఎస్ గడ్డ. గత రెండు సార్లు చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ కేటాయించడం అభినందనీయం. బీసీలకు పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్ పార్టీకు బీసీలమంతా రుణపడి ఉంటాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి అగ్రవర్ణాలకు టికెట్లు ఇచ్చారు. బీఆర్ఎస ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని జిమ్మికులు చేసినా జ్ఞానేశ్వర్ గెలుపును అపలేరు. బీసీలను కించపరుస్తూ మాట్లాడిన అగ్రవర్ణ నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలంటే జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నది.

-బండారు మల్లేశ్ ముదిరాజ్, ఆర్కేపురం వాసి

కాంగ్రెస్ నేతకు గుణపాఠం చెబుతాం..

ఏండ్ల తరబడి పాలించిన కాంగ్రెస్‌కు వెనుకబడిన వర్గాల సంక్షేమం ఏనాడు కనబడలేదు. నాటి నుంచి నేటి వరకు కేవలం వారిని ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడి వదిలేశారు. అత్యంత కీలకమైన చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బీసీలకు ఇవ్వక పోగా.. ఇచ్చిన పార్టీలను నిందించటం ఏమాత్రం సరికాదు. బీఆర్ఎస్ తొలి నుంచి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నది. తాజాగా చేవెళ్ల స్థానం టికెట్‌ను బీసీ బిడ్డ కాసానికి ఇచ్చి మరోసారి పెద్దమనస్సును చాటుకున్నది. ఈ ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా నిలిచి కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెబుతాం.

పోతుల రాజేందర్ పటేల్

అహంకార కాంగ్రెస్‌కు చుక్కలు చూపిద్దాం..

ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన వర్గాల రాజ్యాధికారంతోనే సమాజంలో మార్పులు సాధ్యం. ఆ దిశగా కృషి చేసే రాజకీయ పార్టీలకు అండగా నిలువాలి. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల స్థానం టికెట్‌ను బీసీ వర్గానికి చెందిన కాసానికి ఇచ్చిన బీఆర్ఎస్ ఆ వర్గాలపై అభిమానాన్ని చాటుకున్నది. బీసీలంతా ఏకమైనా బీసీ అభ్యర్థిని గెలిపించుకోలేరని కాంగ్రెస్ నేత అహంకార పూరితంగా మాట్లాడటం సరికాదు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో బీసీలంతా కలిసికట్టుగా ముందుకెళ్లి కాసానిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలి.

-కృష్ణ ముదిరాజ్

బీసీ అభ్యర్థికే ఓటు వేయాలి..

రాజకీయాలకు అతీతంగా బీసీలంతా బీసీ అభ్యర్థికే ఓటు వేయాలి. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాల్సిన అవసరం ఉంది. బీసీల ఐక్యత అంటే ఏమిటో ఈ పార్లమెంటు ఎన్నికల్లో చాటుదాం. బీసీల ఓట్లు లేనిదే ఏ పార్టీకి మనుగడ ఉండదు. కాంగ్రెస్ పార్టీ అహంకారానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

-బోనకుర్తి రాము, మైలార్‌దేవ్‌పల్లి

పనిచేయని మైకులు.. కార్యకర్తల సెగలు

- పేలవంగా సాగిన ఖైరతాబాద్ కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం
- కార్యకర్తలపై అసహనం వ్యక్తం చేసిన దానం
- హడావుడిగా ముగిసిన ప్రసంగం
- నైరాశ్యంతో వెనుదిరిగిన కార్యకర్తలు

ఖైరతాబాద్, ఏప్రిల్ 19 : శుక్రవారం సోమాజిగూడలోని జయగార్డెన్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలు సెగలు కక్కారు. ఖైరతాబాద్, సోమాజిగూడకు చెందిన కార్యకర్తలెవరూ ఆ సమావేశంపై ఆసక్తి చూపించినట్లు కనిపించలేదు. సుమారు మూడు గంటల సేపు కొనసాగిన ఈ సమావేశం కాస్త పేలవంగా సాగడంతో నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేయడం ఎమ్మెల్యే వంతైంది. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, పారాచూట్ కార్పొరేటర్లు, నాయకులు హాజరైన ఈ సమావేశంలో ఎమ్మెల్యే దానం ప్రసంగిస్తుండగా, ఒక్కసారిగా మైకు పనిచేయడం మానేసింది. అందుబాటులో ఉన్న మరో మైకు తెప్పించినా అదీ పనిచేయలేదు. ఎలాగోలా సరిగా పనిచేయని మైకులోనే తన ప్రసంగాన్ని ముగించాడు. ఇదిలా ఉండగా, మేయర్, ఎంపీలు హాజరైన సమావేశంలో కనీసం మైకు సిస్టమ్ మెయింటెనెన్స్ కూడా చేయకపోవడంపై మొక్కుబడిగా వచ్చిన ఆ కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. హడావుడిగా ప్రసంగాన్ని ముంగించడంతో కార్యకర్తలు వెనుదిరిగారు. ఎమ్మెల్యే చెప్పె అబద్దాలు వినలేకే మైకు మూగబోయిందంటూ కొందరు కార్యకర్తలు తిట్టుకోవడం కనిపించింది.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

బండ్లగూడ, ఏప్రిల్ 19: మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మానసహిల్స్ ప్రధాన రహదారి వద్ద ఎంహెచ్ 24 ఏబీ 6253 డీసీఎంలో 15 క్వింటళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. చాంద్రాయణగుట్టకు చెందిన సల్మాన్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి ఓ గౌడన్‌లో నిల్వ ఉంచి వాటిని మహారాష్ట్రకు తరలిస్తుంటారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మహారాష్ట్రకు చెందిన అమెర్ మహినూబ్ షేక్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ.3లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తపాలాశాఖ ప్రజలకు ధీమా

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19: తపాలాశాఖ ప్రజలకు ధీమాగా నిలుస్తోందని హైదరాబాద్ సౌత్, ఈస్ట్ డివిజన్ అధికారి హైమావతి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సౌత్, ఈస్ట్ డివిజన్ పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన డి.బాబు అనే వ్యక్తి రూరల్ పోస్టల్ లైఫ్‌ఇన్సూరెన్స్ పాలసీ (లక్ష రూపాయాల పాలసీ తీసుకొని) కొన్ని వాయిదాలు చెల్లించి మూడు సంవత్సరాల తర్వాత ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో పాలసీ డబ్బులను ఆయన భార్య యాదమ్మకు నగర కార్యాలయంలో రూ.1,31లక్షల చెక్కును పంపిణీ చేశారు.

లక్షే లక్ష్యం

బండ్లగూడ, ఏప్రిల్ 19: రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో లక్షే లక్ష్యం అనే పథకాన్ని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమాన్ని మేనేజర్ శ్రీనాథ్ ప్రారంభించారు. ఈ పథకంతో ప్రతి రోజు ఆర్టీసీ డిపోకు వచ్చే కలెక్షన్‌ను పెంచి లక్ష రూపాయలను అదనంగా సమకూర్చడమే అని డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడంతో పాటు ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సును ఆశ్రయించి ప్రయాణించేలా అవగహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలేయ వ్యాధులపై అవగాహన ర్యాలీ

ఖైరతాబాద్, ఏప్రిల్ 19 : వరల్డ్ లివర్ డే సందర్భంగా లక్డీకాపూల్‌లోని గ్లెనిగల్స్ గ్లోబల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్‌తో కలిసి కాలేయ వ్యాధులపై అవగాహన వాకథాన్, సైక్లాథాన్‌ను నిర్వహించారు. ఈ ర్యాలీని ఆస్పత్రి సీసీఈవో డాక్టర్ నాగేశ్వర్ రావు, లీవర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ చందన్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్మిత్, డాక్టర్ రాజగోపాల్ ఆచార్య, హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ వ్యవస్థాపకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మాపై పోలీసుల వేధింపులు ఆపాలి

మదన్‌పల్లి కొత్తతండాలో భూమి పత్రాలను చూపుతూ నిరసన తెలుపుతున్న గిరిజన రైతులు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19: మాపై పోలీసుల వేధింపులు ఆపాలని కోరుతూ గిరిజన రైతులు ఆందోళనకు దిగిన సంఘటన శంషాబాద్ మండలంలోని మదన్‌పల్లి కొత్త తండాలో జరిగింది. గిరిజన రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మదన్‌పల్లి కొత్త తండాకు చెందిన వడ్త్యా కిషన్ 3 ఎకరాలు, నేనావత్ దేవుజకు 3 ఎకరాలు, పాత్లావత్ గోబ్ర్యాకు ఎకరా మదన్‌పల్లి రెవెన్యూ పరిధిలో అసైన్డ్ భూములు ఉన్నాయి. వాటిని పూర్వకాలం నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఈ భూముల్లోకి గిరినులను రావద్దంటూ 15 రోజుల నుంచి శంషాబాద్ రూరల్ పోలీసులు బెదిరిస్తున్నారని రైతులు తెలిపారు. తమ భూమిలోకి రానివ్వకుంటే ఊరుకునేదిలేదని భూమిలోనే మండుటెండలో ఆందోళనకు దిగారు. తమ భూములలోకి పోలీసులు రావడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాభూముల జోలికి వస్తే ఎక్కడికైన వెళ్తామని గిరిజనులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై ఎస్సై భాస్కర్‌ను వివరణ కోరగా మదన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని భూములను సదరు గిరిజనులు గతంలోనే అమ్ముకున్నారు. కాని వారికి మ్యూటేషన్ కాకపోవడంతో రైతులు సాగు చేసుకుంటున్నారు. కొనుగోలుదారుల ఫిర్యాదు మేరకు అక్కడి వెళ్లిన్నట్లు తెలిపారు. గిరిజనుల వద్ద భూమికి సంబంధిచిన పత్రాలను చూపాలని కోరిన్నట్లు తెలిపారు. సరైన పత్రాలు ఎవరికీ ఉంటే వారికే భూమి చెందుతుందని తెలిపారు.

బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా అన్నపురెడ్డి బీమార్జున్‌రెడ్డి



బండ్లగూడ, ఏప్రిల్ 19: బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా అన్నపురెడ్డి బీమార్జున్‌రెడ్డి నియమితులయ్యారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన బీమార్జున్‌రెడ్డి పలు పార్టీల్లో కీలక నేతగా పని చేశారు. ప్రస్తుతం ఆయన బీజేపీలో ఉన్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆయనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.

బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో ఆకృతి డిజైనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేబుల్ లవ్6 ఎగ్జిబిషన్‌ను నిర్వాహకులు శశినహత శుక్రవారం ప్రారంభించారు.

పోలింగ్ స్టేషన్లలో సర్వే..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 19: లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న పోలింగ్ స్టేషన్లలో సర్వే నిర్వహిస్తున్నారు. బీఎల్‌ఓలతో పాటు సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి సంబంధిత గృహాల్లో ఓటర్లు ఉన్నారా లేదా పరిశీలిస్తున్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఓటరు జాబితాలతో పూర్తిస్థాయి సర్వే చేపట్టారు.

విద్యార్థులు వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలి

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 19: లోక్‌సభ ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ నమోదు చేసేందుకు యువతీ యువకులు కృషి చేయాలని యూసీడీ డీపీఓ, జూబ్లీహిల్స్ నోడల్ ఆఫీసర్ వెంకట కిషన్ రావు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలోని పడాల రామిరెడ్డి లా కళాశాలలో విద్యార్థులకు 'స్వీప్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు 18 ఏండ్లు నిండగానే ఓటరుగా నమోదు చేయించుకోవాలని.. అంతేకాకుండా తొలిసారి ఓటుహక్కు వినియోగానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనడంతో పాటు అర్హులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నగదుతో ఉడాయించిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 19: పనిచేస్తున్న సంస్థకు చెందిన నగదును తస్కరించి.. ఉడాయించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. దోమల్‌గూడకు చెందిన జి.నరేశ్ ఎనిమిది నెలలుగా అఫ్జల్‌గంజ్‌లోని కుల్‌దీప్ వైన్స్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 18న షాపులో రోజువారీ కలెక్షన్‌గా వచ్చిన రూ.8.33 లక్షల నగదును బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎస్ బ్యాంక్‌లో డిపాజిట్ చేసేందుకు అదే షాపులో పనిచేస్తున్న తేజతో కలిసి బయలుదేరాడు. నరేశ్ బైక్ నడిపిస్తుండగా.. క్యాష్ బ్యాగుతో తేజ వెనుక కూర్చున్నాడు. బ్యాంకు వద్దకు వచ్చిన తర్వాత.. నగదు బ్యాగ్‌తో నరేశ్ లోనికి వెళ్లగా.. తేజ బ్యాంకు బయటే ఉండిపోయాడు. బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేసే సమయంలో లెక్కించగా.. రూ.1.50 లక్షలు తగ్గాయి. దీంతో బయటకు వచ్చి చూడగా తేజ కనిపించలేదు. అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. అన్ని ప్రాంతాల్లో గాలించినా లాభం లేకపోవడంతో శుక్రవారం నరేశ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 19: ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు టి.వెంకట్రాములు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండుతున్న ఎండల్లో కూలీలు పనిచేస్తూ వడదెబ్బకు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంచుపల్లి మండలంలో బూరుగు వెంకటమ్మ అనే గిరిజన మహిళ ఉపాధి పథకంలో కూలీ పనిచేస్తున్న క్రమంలో వడదెబ్బ తగిలి మృతి చెందడం జరిగిందన్నారు. కూలీలు పనిచేసే ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలను కల్పించాల్సి ఉండగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వడదెబ్బ తగిలి మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ముగిసిన ఎఫ్ఎన్‌సీసీ ఓపెన్ టెన్నిస్ టోర్నీ

బంజారాహిల్స్, ఏప్రిల్ 19 : ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ ఉమెన్స్ విభాగం ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. గెలుపొందిన క్రీడాకారులకు ఎఫ్ఎన్‌సీసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్‌తో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. సింగిల్స్ ఫైనల్స్‌లో ఆకాంక్ష విన్నర్‌గా, అభయ వేమురి రన్నరప్‌గా నిలిచారు. డబుల్స్ ఫైనల్స్‌లో ఆకాంక్ష, యువరాణి బెనర్జీల జోడి విజేతలుగా నిలువగా, రెండో స్థానంలో మేధావి సింగ్, ఆయుషా సింగ్ రెండోస్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు ఆదిశేషగిరి రావు, కార్యదర్శి ముళ్లపూడి మోహన్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ చాముండేశ్వరి నాథ్, హెచ్ఈఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు జాస్తి వెంకట్, కృష్ణంరాజు, కాజా సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు కేఎస్ రామారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీపీ శ్రీనివాస్ రెడ్డి

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT SIRCILLA
A.S.No. 26 of 2019
Between:
Kommu Lachireddi & others ...Pet-Appellants
And.
Thipireddi Surender Reddy & others ...Respondents
To,
R.7: Police Sadguru w/o Samender Reddy, aged 64 years, r/o Flat No. 5, Venkateshwara Apartments, Jeedimetla, Hyderabad.
R.9: Gurram Sulochana w/o Srinivas Reddy, aged 60 years, r/o Flat No.2, Road no.5, Hanman Apartments, Jubilee Hills, Hyderabad.
PUBLIC NOTICE
This is to notice to above persons that the appellants filed above appeal against you and same is posted on: 3-5-2024 for your appearance.
Therefore, you are hereby directed by the Hon'ble Prl. District Court to attend on: 3-5-2024 at 10-30 AM in above court personally or through advocate otherwise the matter will decide in your absence as per law.
// By the order of the court //
Sd/- GOVIND BHASKER, Advocate, Sircilla. Cell: 94404 61968.